www.ntnews.com | నమస్తే తెలంగాణ

# ఆ రూ.25 వేల కోట్ల సంగతేంటి?

**సుబ్రతారాయ్ మృతితో తిరిగి సెబీ వద్దనున్న సహారా నిధులపై ఫోకస్**

వాణిజ్య




న్యూఢిల్లీ, నవంబర్ 15: సహారా గ్రూప్ అధినేత సుబ్రతారాయ్ మరణించిన నేపథ్యంలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్దనున్న రూ.25,000 కోట్ల సహారా నిధులు తిరిగి ఫోకస్‌లోకి వచ్చాయి. దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా 75 ఏండ్ల సుబ్రతారాయ్ మంగళవారం మృతిచెందారు. మరణించేనాటికి ఆయన గ్రూప్ సంస్థలకు సంబంధించి పలు రెగ్యులేటరీ, లీగల్ పోరాటాలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పొంజి స్కీముల ద్వారా సహారా కంపెనీలు నిధులు సమీకరించాయన్న ఆరోపణల్ని ఎప్పటికప్పుడు సహారా గ్రూప్ ఖండిస్తున్నప్పటికీ, ఆ కేసులు ఇంకా కొనసాగుతున్నాయి. రెండు సహారా గ్రూప్ సంస్థలు-సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ (ఎస్ఐఆర్ఈఎల్), సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ (ఎస్‌హెచ్ఐసీఎల్)లు ఆప్షనల్లీ పుల్లీ కన్వర్టబుల్ బాండ్లు (ఓఎఫ్‌సీడీలు) ద్వారా దాదాపు 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల నుంచి సమీకరించిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ 2011లో ఆ కంపెనీలను సెబీ అదేశించింది. నియంత్రణలు, నిబంధనలను ఉల్లంఘిస్తూ నిధుల్ని సహారా కంపెనీలు సమీకరించాయన్న కారణంగా మార్కెట్ రెగ్యులేటర్ ఈ ఆదేశాలు జారీచేసింది. పలు అప్పీళ్ల అనంతరం 2012 ఆగస్టులో సుప్రీంకోర్టు సెబీ ఆదేశాల్ని సమర్థిస్తూ సహారా కంపెనీలు మదుపరుల నుంచి సమీకరించిన డబ్బును 15 శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలన్నది. అలాగే ఇన్వెస్టర్లకు నిధులు రిఫండ్ చేయడానికి సెబీ వద్ద రూ.24,000 కోట్లు డిపాజిట్ చేయాలంటూ సహారా గ్రూప్‌ను సుప్రీం ఆదేశించింది. తమ 95 శాతం మంది ఇన్వెస్టర్లకు నేరుగా రిఫండ్ చేశామంటూ సహారా గ్రూప్ క్లెయిం చేసినా, సెబీ వద్ద సుప్రీం ఆదేశాలను అనుసరించి డిపాజిట్ చేసింది.

### 19 లక్షల దరఖాస్తులు

సెబీ వార్షిక నివేదిక ప్రకారం సహారా డబ్బు క్లెయించేస్తూ 2023 మార్చి 31నాటికి 53,687 ఖాతాలకు సంబంధించి 19,650 దరఖాస్తులు అందాయి. ఇందులో 48,326 ఖాతాలకు చెందిన 17,526 దరఖాస్తుదార్లకు రిఫండ్ ఇచ్చినట్టు సెబీ తెలిపింది. ఇందుకు రూ.67.98 కోట్ల వడ్డీతో సహా 138.07 కోట్లు చెల్లించామన్నది. మిగిలిన దరఖాస్తుదార్ల రికార్డులు సహారా గ్రూప్ సమర్పించిన డాటాలో లభ్యంకానందున, ఆ దరఖాస్తుల్ని క్లోజ్ చేసినట్టు సెబీ తెలిపింది. 2023 మార్చి 31నాటికి జాతీయ బ్యాంక్‌ల్లో డిపాజిట్ చేసిన మొత్తం రూ.25,163 కోట్లు ఉందని రెగ్యులేటర్ వెల్లడించింది.


### 128 ట్రక్కుల్లో డాక్యుమెంట్లు

*ఇన్వెస్టర్లకు జారీచేసిన ఓఎఫ్‌సీడీల వివరాలు, చెల్లింపు బిల్లులు తదితరాలతో కూడిన డాక్యుమెంట్లను 128 ట్రక్కుల్లో సెబీ వద్దకు సుబ్రతారాయ్ పంపించడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ డాక్యుమెంట్ల భద్రపర్చడానికి సెబీ ఒక ప్రత్యేక వేర్‌హౌస్‌ను లీజ్‌కు తీసుకుంది. తర్వాత వాటిని డిజిటలైజ్ చేయించింది. రిఫండ్ చేయడానికి ఇన్వెస్టర్ల నుంచి క్లెయింలు కోరుతూ దేశవ్యాప్తంగా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చింది. కానీ తగినన్ని క్లెయింలు అందకపోవడంతో 11 ఏండ్లలో కేవలం రూ.138.7 కోట్ల రిఫండ్స్‌ను మాత్రమే సెబీ ఇవ్వగలిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.7 లక్షలు మాత్రమే ఇన్వెస్టర్లకు చెల్లించింది. ప్రత్యేకంగా ఓపెన్ చేసిన బ్యాంక్ ఖాతాల్లో ఉంచిన రెండు సహారా గ్రూప్ కంపెనీల సొమ్ము రూ.25,000 కోట్లను మించిపోయింది.*

# టీసీఎస్ బదిలీలు అనైతికం

**కార్మిక శాఖకు ఐటీ ఉద్యోగుల యూనియన్ ఫిర్యాదు**

న్యూఢిల్లీ, నవంబర్ 15: టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 'అనైతిక బదిలీ ప్రక్రియలు' అనుసరిస్తుందంటూ ఐటీ వర్కర్స్ యూనియన్ నైట్స్ (నాస్కెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్) కేంద్ర కార్మిక, ఉపాధికల్పనా శాఖకు ఫిర్యాదు చేసింది. తగిన నోటీసు, సంప్రదింపులు లేకుండా వివిధ నగరాలకు 2000 మంది ఉద్యోగుల్ని టీసీఎస్ బలవంతపు బదిలీలు చేసి, వారికి, వారి కుటుంబాలకు తీవ్ర వేదనకు గురిచేసిందని నైట్స్ పేర్కొంది. తమకు ఈ అంశమై 180కిపైగా ఫిర్యాదులు అందాయన్నది. బదిలీ ఆదేశాల్ని పాటించకపోతే క్రమశిక్షణా చర్యల్ని తీసుకోవాల్సి వస్తుదంటూ టీసీఎస్ ఉద్యోగుల్ని హెచ్చరించినట్టు యూనియన్ అధ్యక్షుడు హరప్రీత్ సింగ్ సలూజా చెప్పారు. ఇటువంటి అనైతిక ప్రక్రియల నుంచి ఐటీ ఉద్యోగుల్ని సంరక్షించేందుకు ఈ అంశంపై దర్యాప్తు జరిపి తగిన చర్యల్ని తీసుకోవాలంటూ తాము కేంద్ర కార్మిక శాఖను కోరామన్నారు.



# రికార్డు గరిష్ఠానికి వాణిజ్యలోటు

**నెల తేడాలోనే భారీ పెరుగుదల**

### 19 బిలియన్ డాలర్ల నుంచి 31 బిలియన్ డాలర్లకు

న్యూఢిల్లీ, నవంబర్ 15: భారత్ వాణిజ్యలోటు అక్టోబర్ నెలలో రికార్డు గరిష్ఠస్థాయికి చేరుకుంది. 2023 సెప్టెంబర్‌లో 19.37 బిలియన్ డాలర్లున్న ఈ లోటు అక్టోబర్‌లో ఏకంగా 31.46 బిలియన్ డాలర్లకు పెరిగింది. రాయిటర్స్ నిర్వహించిన సర్వేలో వాణిజ్యలోటు 20.50 బిలియన్ డాలర్లకు చేరవచ్చన్న ఆర్థికవేత్తల అంచనాల్ని సైతం మించుతూ లోటు ఎగిసిపోయింది. 2022 అక్టోబర్‌లో ఇది 26.31 బిలియన్ డాలర్లు. ఎగుమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసాన్ని వాణిజ్యలోటు లేదా మిగులుగా వ్యవహరిస్తారు. ఈ ఏడాది అక్టోబర్‌లో ఎగుమతులు నిరుడు ఇదేనెలతో పోలిస్తే 6.21 శాతం వృద్ధితో 33.57 బిలియన్ డాలర్లకు చేరగా, దిగుమతులు 10 శాతంపైగా పెరిగి 65.03 బిలియన్ డాలర్ల వద్ద నిలిచాయి. అంతర్జాతీయ చమురు ధరలు పెరగడంతో దేశం దిగుమతుల బిల్లు అధికం కావడానికి ఒక కారణం కాగా, బంగారం దిగుమతులు పెరగడం మరో కారణం. గత నెలలో పుత్తడి దిగుమతులు 2022 అక్టోబర్‌తో పోలిస్తే 3.70 బిలియన్ డాలర్ల నుంచి 7.23 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక సర్వీసుల ఎగుమతులు ఈ ఏడాది సెప్టెంబర్‌లో 29.37 బిలియన్ డాలర్లుకాగా, అక్టోబర్‌లో ఇవి 28.70 బిలియన్ డాలర్లకు తగ్గాయి. సర్వీసుల దిగుమతులు 14.91 బిలియన్ డాలర్ల నుంచి 14.32 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్య ఏడు నెలలకాలంలో ఎగుమతులు 7 శాతం క్షీణించి 244.89 బిలియన్ డాలర్లకు తగ్గగా, దిగుమతులు సైతం 8.95 శాతం తగ్గుదలతో 391.96 బిలియన్ డాలర్ల వద్ద నిలిచాయి. దీంతో 147 బిలియన్ డాలర్ల వాణిజ్యలోటు నమోదయ్యింది.




| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | police. K.Chandrashekar Rao shown as A-1. | | |
| 5 | 19-BAL KONDA | PRASHANTH REDDY VEMULA | FIR No:161/ 2018 TS Police Station Morthad, Nizamabad DistrictHon' ble Spl.Judicial Magistrate of II Class Court, Armoor, Nizamabad District | Sec.188 IPC Disobedience to order duly promulgated by public servant | -Nil- | -Nil- |
| 6 | 24-MAN-THANI | PUTTA MADHUKAR | FIR No.131/ 2023 PS Adavi Mutharam Dist.Prof.Jayashankar Bhupalpalli(Charge sheet Not yet filed) | 171G, 188, 504,505 R/W 34 IPC and Sec.123(3A) and 125 of R.P.Act. Initially complaint filed befo re Returning Officer 24-Manthani Assembly Consituency by Congress Party Member and on the recommendation of R.O. present case was registered on the allegation of MCC | -Nil- | -Nil- |
| 7 | 26-KARIM-NGAR | GANGULA KAMALAKAR | 1)FIR No:299/ 2013. Saifabad Police Station, Hyderabad City<br>2)FIR No:686/ 2011. Saifabad Police Station, Hyderabad<br>3)FIR No:365/ 2011. Saifabad Police Station, Hyderabad<br>4)FIR No:130/ 2011. Saifabad Police Station, Hyderabad<br>5)FIR No:789/ 2011.Saifabad Police Station, Hyderabad<br>6)Cr.No:67/2010 Dharmabad Maharastra State JFMC Dharmabad<br>7) FIR No:429/ 2018. PS SHO 2 Town Karimnagar JMFC Karimnagar<br>8)FIR No:415/ 2018.PS SHO I town Karimnagar JMFC Karimnagar<br>9)W.P.No:26564/2023 Hon'ble High Court of Telangana, Hyderabad | 151 Cr.P.C Raising slogans's against Government of A.P and shown as A5<br>151 Cr.P.C Squatted on the road and tried to obstruct the free flow of the traffic and shown as A4<br>151 Cr.P.C Squatted on the road and tried to obstruct the free flow of the traffic and shown as A12<br>151 Cr.P.C Squatted on the road and tried to obstruct the free flow of the traffic and shown as A5<br>151 Cr.P.C Squatted on the road and tried to obstruct the free flow of the traffic and shown as A5<br>Sec.353,324,323,336,337,504, 506,109 r/w Sec.34 IPC Obstructing the public servant from discharging his duties assaulting causing insult and criminal intimidation with common intention.<br>U/s. 188 IPC Nature of offence is Wrongful restrain and disobedience to order promulgated by public servant.<br>U/s.341, 188 IPC. Nature of offence is Wrongful restrain and disobedience to order promulgated by public servant.<br>U/s.341, 188 IPC. Nature of offence is Wrongful restrain and disobedience to order promulgated by public servant.<br>Allegations made in the said writ petition are false and motivated. | CC.No. 23/2018, Hon'ble Special Session Judge, Hyderabad Conviction Orders dt:07.04. 2021 | U/sec. 145(b) & 147 of railways act) in this case Tresspassed into Railway Premises Sentenced to pay fine of Rs.100/- and Rs. 500/- for the offences U/Sec 145(b) & 147 of railways act. |
| 8 | 29-SIR-CILLA | KALVA KUNTLA TARAKA RAMA RAO | 1)FIR No.105/ 2012 Police Station: Govt.Rly Police, Vikarabad (No charge sheet filed/ Not Charge)<br>2)FIR No:955/ 2011 Police Station: Banjara Hills, Hyderabad (No charge sheet filed/ Not charged)<br>3) FIR No:92/ 2011, Police Station: Govt.Railway Police, Vikarabad (No chargesheet filed/Not charged) | U/s 144, 147, 188,341 R/w Sec.109 IPC, Sec7(i) of Crl. Amd Act & 152 of IR Act 1989 On 16.10.2011, about 04:20 hrs on the instigation and abatement of JAC headed by 1.Prof. Kodanda Ram 2.K.Chandra shekar Rao 3.Taraka Rama Rao and other accused have set fire on the tract between Chittigadda and Gollaguda down line at KM.No.127/ 6-7 by A1 to A9 K.Tarakarama Rao, was show as A-12<br>U/s.188, 506 of IPC On 15. 10. 2011 at 11.00 hrs received a report of Sri B.Ramesh SI of Police, PS Banjara Hills stating that<br>While he along with staff were on bandobust duties at the residence of Smt.Sabitha Indra Reddy, Hon'ble Minister for Home at Kamalapuri Colony, Banjara Hills some mob consisting of about 20 members gathered and tried to enter into the lane of house of the Hon'ble Minister forcibly in a violent manner in support of call given Rail Roko as part of Sakalajanula Samme given by Kodandaram, Chairman of Political JAC and KCR, TRS President and they staged dharna raising slogans against the government in support of separate Telangana State. K.Tarakarama Rao was shown as A-3<br>U/s.147,341,188,109 R/W Sec.149 of IPC and Sec.147 of IR Act.On 16.10.11 at 12:15 hrs the complaint Sri G.T.Arsu, Dy.SS | CC No:852/2012 II Metropolitan Magistrate (For Railways) Secunderabad Orders dated: 23.11. 2016 | U/s.147 of the Railways Act,1989 I was shown as accused No.3 along with 7 other accused pleaded guilty voluntarily and the same is accepted by the Trail Court. The trail Court vide order dt:23.11. 2016 found guilty of all the Accused including me for the offence U/Sec.147 o the Railways Act 1989. Accordingly, I along of with 7 other Accused were convicted U/Sec. 252 of Cr.P.C. The Trail Court considering the submissions made by all the accused with rgard to quantam of sentence, extended the benefit under Provisions of Probation of Offenders Act and all the Accused A1 to A8 were released U/sec.3 of Probation of Offenders Act, 1958, after due admonition. |